ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 16 జూన్ , 2025 | పేజీలు : 06

# ఆపరేషన్ కగార్ హేయమైన చర్య

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగారు పేరుతో నక్సలైట్లను కాల్చి చంపడం హేయమైన చర్యని వెంటనే కాల్పులు మానుకొని శాంతి చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్‌లు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని తాపీ మేస్త్రి సంఘ భవనంలో ఆదివారం ఆ పార్టీ సీనియర్ నాయకులు సుర్కంటి సాయి రెడ్డి అధ్యక్షతన పార్టీ జెండాను ఆవిష్కరించి వారు ద్వితీయ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆ నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వానాకాలం సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేక పోయి రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులకు కావలసిన నిధులు మంజూరు చేసి సాగునీటి వనరులు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మిరియాల కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా మూశం శివ మరో 9 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల తరువాయి 2లో

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** గత అసెంబ్లీ ఎన్నికల ముందు గొల్ల కుర్మలకు ఇస్తామన్న రెండు లక్షల రూపాయల నగదు బదిలీ పథకం వెంటనే ప్రారంభించాలని గొర్రెల, మేకల పెంపందార్ల సంఘం జి.ఎం.పి.ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో గల కోదండ రాంరెడ్డి పెద్దన్న భవనంలో సమావేశం నేలకంటి జంగయ్య అధ్యక్షతన జరి



## గొల్ల కుర్మలకు నగదు బదిలీ ప్రారంభించాలి

గింది. ఈ ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసింహ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13000 యూనిట్లు రావాల్సి ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగదు బదిలీ ద్వారా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చి యేడాదిన్నర దాటినా అమలు చేయలేదని విమర్శించారు.వరుసగా ప్రభుత్వాలు గొల్ల కురుమలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి తప్ప హామీల అమలులో చిత్తశుద్ధి లేదన్నారు. యాదాద్రి జిల్లాలో 342 మంది రూ 43,750 చొప్పున నాలుగేళ్ళ క్రితం డీడీలు తీసి కలెక్టర్ ఖాతాలో జమ చేయగా ప్రస్తుత ప్రభుత్వం వారికి డబ్బులు తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నగదు బదిలీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకంలో రూ.700 కోట్ల అవినీతికి పాల్పడిందనే సాకుతో ఏడాదిన్నర కాలంగా గొర్రెలు పంపిణీ నిలిపివేసిందని అన్నారు. అవినీతిపై విచారణ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల మేకల పెంపకందారులు అనేక సంవత్సరాలు జిఎంపియస్ ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న 559, 1016, 64 జీవోలను పటిష్టంగా అమలు చేయాలని, జిల్లా పశుసంవర్ధక శాఖలో ఉన్న ఖాళీగా 42 పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,ఇప్పటికే ఉన్న వెటర్నరీ డాక్టర్లు గొర్రెల కాపరులకు అందుబాటులో ఉండాలని,పశు వైద్యశాలల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు. గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటా కోసం గొల్ల కుర్మలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ బండారు నరసింహ, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఎంపీ ఎస్ నాయకులు తంగళ్ళ బుచ్చయ్య, చంద్రయ్య అల్లం మల్లయ్య, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి

## ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా : ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**ప్రజాపక్షం/కోదాడ:** ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మంత్రి ఉత్తమ్‌తో పాటు తనకు ఆర్యవైశ్య సంఘాలతో విడదీయని అనుబంధం ఉందని, ఆత్మీయ భావాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటి ఆడబిడ్డగా తనను అదరిస్తున్నారని, ఆర్యవైశ్య సేవ స్ఫూర్తి సమస్త లోకానికి ఆదర్శమని కొనియాడారు. ఆర్యవైశ్యుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవచ్చని అన్నారు. ఆర్యవైశ్య నూతన భవన నిర్మాణానికి తనవంతు సహకరిస్తానని అన్నారు. వాసవిమాత అశీర్వాదంతో అతి త్వరలో భవన నిర్మాణానికి పనులు ప్రారంభమవుతాయని, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రంలోనే అత్యంత బలమైన మహాసభ అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహిళ విభాగం మరింత చైతన్యవంతంగా ఉండాలన్నారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కోదాడ వైశ్యులు రాజకీయ చైతన్యంలో అగ్రస్థానంలో ఉంటారని కొనియాడారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ద్వారా పేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహాకారం అందిస్తానన్నారు ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. నూతన అధ్యక్షులుగా వెంపటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి సోమనర్సయ్య, కోశాధికారి చల్లా లక్ష్మి కాంత్‌తో పాటు కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మి నారాయణ, మహిల విభాగంలో ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలుగా గరిణే ఉమామహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి , కోశాధికారిగా వెంకటలక్ష్మి తో పాటు కార్యవర్గాన్ని, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా ఉప్పల శారద, జిల్లా రాజకీయ విభాగ చైర్మన్‌గా కక్కిరేణి శ్రీనివాస్, మీడియా విభాగ అధ్యక్షులుగా వంగవీటి తరువాయి 2లో

# సొంత డబ్బులతో సిసి రోడ్డు నిర్మాణం



2




# కథకు పుట్టినిల్లు నల్లగొండ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఆధునిక తెలుగు కథకు నల్లగొండ పుట్టినిల్లు అని తెలుగు సాహిత్యంలో నల్లగొండ కథ తనదైన స్థానాన్ని సంపాదించుకున్నదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నల్లగొండకు చెందిన కథా రచయిత డాక్టర్ సాగర్ల సత్తయ్య రచించిన బర్కతి కథా సంపుటిని ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. నల్లగొండలోని యుటీఎఫ్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జీవద్భాషను, సంస్కృతిని గ్రామీణ వాతావరణాన్ని సాగర్ల సత్తయ్య కథలు అద్భుతంగా చిత్రించాయన్నారు. కార్యక్రమానికి తరువాయి 2లో

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాసరావు, ఎన్నారై విభాగం చైర్మన్‌గా ఇరుకుల చెన్నకేశవరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓరుగంటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా బొమ్మిడి అశోక్, ప్రధాన కార్యదర్శిగా చల్లా అశోక్, కోశాధికారిగా స్వామి గణేష్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ భరత్‌చంద్ర, ఇమ్మడి అనంతచక్రవర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు, సంఘం నాయకులు, అవోపా బాధ్యులు, వాసవిక్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ హేయమైన చర్య

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి గోదల భూషణ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పబ్బు యాదయ్య, మాజీ మండల కార్యదర్శి భీమగోని నరసింహ, ముసునూరి రాములు, కొమ్ము బాల నరసింహ వల్లందాసు సోమయ్య, కప్పెర రామచంద్రం, వంగరి నరసింహ, కంటే శ్రీశైలం, మొగిలిపాక మైసయ్య, జక్కి నరసింహ, బొడ్డు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా ఈనెల 28న మండల మహాసభలు నిర్వహించినట్లు తెలిపారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

ప్రజాపక్షం/ఎర్రపల్లి : ఎర్రపల్లి మండల పరిధిలోని ధర్మ వరంలో ఆదివారం బహుజన్ సమాజ్ పార్టీ బూత్ స్థాయి సమావేశంను ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు అలుక రాముడు ఏర్పాటు చేసిన సమావేశంకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. మహనీయులు కలలు గన్న ఆశలు, ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చిన ఓటు ద్వారా సాధించవచ్చు అని అన్నారు. గ్రామస్థాయి ప్రజలకు పూలే దంపతులు నుండి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీ రామ్ వరకు చరిత్రను బోధించాలని సూచించారు. కాన్సీరామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళా బెహెన్ మాయావతిని 4 పర్యాయాలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు గుర్తు చేశారు. నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. మహనీయులు సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను కైవసం చేసుకోవచ్చని అన్నారు. క్షేత్రస్థాయి సమావేశంలో రాజు, నితిన్, కుమార్, రాముడు, హరిజన రాజు తదితరులు ఉన్నారు.

# నెల్లూరి దేవుడి కృష్ణయ్య మృతి బాధాకరం



ప్రజాపక్షం/అనంతగిరి: నెల్లూరి దేవుడి కృష్ణయ్య మృతి చాల బాధకరమని, ఆయన నిత్యం ప్రజల కోసం పోరాటం చేసే వ్యక్తి అని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన మంచి మనిషి కృష్ణయ్య మృతి తీరనిలోటు అని అన్నారు. అనంతరం ఆయన మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌రావు, రాయపూడి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఆహారపు అలవాట్లు మార్చుకోండి

వైద్యులు గోపాలం శివన్నారాయణ



ప్రజాపక్షం/మిర్యాలగూడ: మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లను మార్చుకోని ఆయు ప్రమాణాన్ని పెంచుకోవాలని ప్రముఖ నరాల వైద్యులు గోపాలం శివన్నారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో నవ జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని పక్షపాతం, ఫిట్స్, బీపీ, షుగర్‌కు వ్యాధులకు సంబంధించిన 260 మందిని పరీక్షించి దాతలు అభ్యాస్ స్కూల్ అధినేత వంగాల నిరంజన్‌రెడ్డి, శాస్త్రవేత్త బంటు భాస్కర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రెహానాఅలీ దాతృత్వంతో రోగులకు 4నెలలకు సరిపడా మందులను ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఒక గంటల వ్యాయామం, శారీరక శ్రమ చేయడం, చిన్న చిన్న పనులకు బైక్ వాడకుండా నడక మార్గాన వెళ్లాలని, ఆహారాన్ని మితంగా తీసుకోవాలని, వైద్యుని సలహా మేరకు మందులను వాడడం ద్వారా జీవన ప్రమాణాన్ని పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యులు కోమలి, రిటైర్డ్ ఎస్‌బిఐ డీజీఎం సైదిరెడ్డి, జేవీవీ జిల్లా అధ్యక్షుడ గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, పారేపల్లి సత్యనారాయణరావు, శోభారాణి, సురేష్‌కుమార్, మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి, నక్క శ్రీనివాస్, వెంకటరమణారెడ్డి, సత్యానారాయణ, మట్టారెడ్డి, ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు నంది అవార్డు అందుకున్న చింతపల్లి సదాలక్ష్మి




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఫ్రండ్‌షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాదులో అలియాడ్ ఆర్టిస్ట్ ఆడిటోరియంలో నిర్వహించిన డాక్టర్ అవార్డ్స్ గ్లోబల్ ఐకాన్ ఎక్సెలెంట్ అవార్డు, ప్రధానోత్సవ కార్యక్రమంలో నల్లగొండ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త చింతపల్లి సదాలక్ష్మికి బంగారు నంది అవార్డును, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణు గోపాల చారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలచారి, ప్రముఖ హాస్య నటుడు డాక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ డాక్టర్ ఆలూరి విల్సన్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక రంగాలలో, వివిధ కళా రంగాలలో సేవ చేస్తున్న వారిని గుర్తించి అవార్డుల ద్వారా ప్రోత్సహిస్తున్న, సంస్థను అభినందించారు. సమాజంలో సామాజిక సేవ చేసే, సామాజిక కార్యకర్తలను, కళాకారులను, వివిధ రంగాలలో ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే వారిని గుర్తించడం సంతోషకరమని అన్నారు. సదాలక్ష్మి మాట్లాడుతూ తను గత కొన్ని సంవత్సరాలుగా పాలు సామాజిక కార్యక్రమాలలో స్వచ్ఛందంగా నిర్వహిస్తూ పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత విజయ చిత్ర, గుర్రపు విజయ్ కుమార్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి డాక్టర్ ఎంఎస్ బాలకృష్ణ, సితేంద్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ దేవసేన, సీనియర్ కవి డాక్టర్ రామకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ సి నారాయణస్వామి, గుజరాత్ బ్రహ్మ సమాజ అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కుమార్ మోహత తదితరులు ఉన్నారు.

# చెన్నమనేనిపల్లి ఎంఆర్‌పిఎస్ కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చెన్నమనేనిపల్లి ఎంఆర్‌పిఎస్ గ్రామ నూతన కమిటిని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు ఎదుళ్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా నిరసనమెట్ల రామకృష్ణ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా సైదులు, ఉపాధ్యక్షులుగా రాంబాబు, కార్యదర్శిగా బిక్షమయ్య, అధికార ప్రతినిధిగా విష్ణుమాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల ఇంచార్జీ యాదయ్య, సిఏపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, అంజి, గణేష్, శేఖర్, సుమన్, జైహింద్ మాదిగలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి సైదులు గౌడ్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్ జన్మదిన వేడుకలను బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి,జిల్లా కార్యదర్శి దీకొండ నవీన్ కుమార్,బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ఉపాధ్యక్షులు గడగోజు విజయకుమార్ చారి,పట్టణ అధ్యక్షులు చెన్నోజు రాజు,ఉప్పల శ్రీనివాస్,కొంపల్లి రామన్న గౌడ్,చింతల విజయకుమార్,ఉప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమం విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/చందూరు: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వార మాట్లాడే రైతు నేస్తం కార్యక్రమం చందూరు మండలం బంగారిగడ్డ గ్రామంలోని రైతు వేదికలో నేడు మధ్యాహ్నం 2 గంటలకు ఉంటుందని బంగారిగడ్డ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి అనూష ఓ ప్రకటనలో తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర రైతులతో నేరుగా ముఖాముఖి కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో మండల రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఈఓ అనూష కోరారు.

# రేపు రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో ప్రమాదవశాత్తు, సహజ మరణం చెందిన క్లెయిమ్‌లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పాలి అనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ నెల 17 హైదరాబాదులోని రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వము ఆలోచన చేయడం బాధాకరమని అన్నారు.2009 నుంచి మన రాష్ట్రంలో లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కార్మికులకు పథకాలు అందుతున్నాయి ఇప్పుడు ఎలాంటి కారణాలు లేకుండా భీమా రంగానికి అప్పజెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు.

# సొంత డబ్బులతో సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గత వారం రోజుల క్రితం గౌడ సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పిలుపు మేరకు గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి ఆలయంలో దైవ దర్శనం చేసుకుని తన సొంత డబ్బుతో సీసీ రోడ్డు, ఇతర అభివృద్ధి పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆదివారం తన సొంత డబ్బులతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అలాగే గ్రామంలో పార్టీలకు అతీతంగా ఎక్కడా ఏమైనా ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరవెల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కల్పనా శ్రీనివాసచారి, చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ, బండసోమారం తాజా మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ, వీరవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం, మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీనివాస్, రేగు ముత్తయ్య పాల్గొన్నారు.

# కథకు పుట్టినిల్లు నల్లగొండ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ సాగర్ల సత్తయ్య చక్కని శిల్పంతో ఆకట్టుకునే శైలిలో కథలు రాశారని కొనియాడారు. మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ కథా పాఠశాల పేరుతో ఇటీవల నల్లగొండలో నూతన కథకులు చక్కని కథలు రాస్తుండడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మునాస్ వెంకట్, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,డాక్టర్ పగడాల నాగేందర్, బైరెడ్డి కృష్ణారెడ్డి, ఎలికట్టె శంకర్ రావు, నకిరేకల్ మండలం విద్యాధికారి మేక నాగయ్య, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడ్ల సైదులు, శీలం భద్రయ్య, బండారు శంకర్ శీల అవిలేను, ముక్కామల జానకిరామ్, డాక్టర్ మెంతబోయిన సైదులు, కాసుల ఆంజనేయులు, కుకుడాల గోవర్ధన్, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి



ప్రజాపక్షం/మునగాల: ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారులపై ఉన్న భద్రత సూచనలను తప్పకుండా పాటించాలని, ప్రైవేట్ పాఠశాలల బస్సుల డ్రైవర్లు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ విద్యార్థులను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నెమ్మదిగా జాగ్రత్తలు పాటించాలని, మూల మలుపుల వద్ద వేగాన్ని నిరోధించాలని తెలిపారు. పిల్లలకు రక్షణగా ఉండాలని, బస్సులు కండిషన్‌లో ఉండేవిధంగా పాఠశాలలు, కళాశాలల యాజమానులు జాగ్రత్తలు పాటించాలని, ముందు వెళ్తున్న వాహనాలను అధిగమించేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు.



## భట్టి విక్రమార్క జన్మదిన వేడుకల్లో ప్రమోద్ కుమార్

**ప్రజాపక్షం/భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాట లేస్తూ జన హృదయ నేత తెలంగాణా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు హైద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. భద్రాచలం, అశ్వరావుపేట, జై బాబు జై భీమ్ జై సబిదాం కోఆర్డినేటర్, భద్రాచలం కొత్త గూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి హృదయపూర్వక జన్మదిన శభాకాంక్షలు తెలిపారు. తెలియజేసిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్న పోత్నాక్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పోరాటాలు నడిపిన అమరజీవి కామ్రేడ్ వేముల

**వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయండి**



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఈ నెల 21వ తేదీన వలిగొండ పట్టణంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు, అనేక కూలీ, భూ పోరాటాలు నడిపిన అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మికులు ఉపాధి, పాలకుల వైఖరి అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సులో వ్యవసాయ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సుకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పాల్గొంటున్నారని నర్సింహ తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన నాయకులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టా పత్రాలు పొందిన మొదటి దశ లబ్ధిదారులు పంజాల లక్ష్మి , లోడి భారతమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగానీ మల్లేశం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పైల్ల దామోదర్ రెడ్డి, రంగ స్వప్న స్వామి, నోముల యాదగిరి, వేముల గణేష్, తవిటి వనజ మరియు దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీనివాస్, చిత్తర్ల అనిల్, మొలుగూరి రాజు మరియు గ్రామ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపితో తడక వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం సమగ్ర మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించి ఆదుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు కోరారు. హైదరాబాదులో ఎంపీతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. భూదాన్ పోచంపల్లి మండల, జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం ఎంపీ ఆయనకు ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. పలు అభివృద్ధి పనులపై ఆయన ఆరా తీశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు కోసం వ్యూహరచనలు చేయాలని సూచించారు. సంస్థాగతంగా చేయవలసిన అత్యవసర పనులను ఎంపీతో ఆయన చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం తీసు



కున్న సంచలన నిర్ణయాలు పథకాల అమలు లబ్ధిదారులకే కాకుండా గడపగడపకు చేరవేయాలని సూచించారు. తడక విష్ణు, గుత్తి బాల శంకర్ వివిధ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# మానసిక వికలాంగులకు పండ్లు బిస్కెట్లు, కిట్ పంపిణీ




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** డిఏడబ్ల్యూన్‌టిఓడియుఎస్‌కె కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం మానసిక వికలాంగులకు పండ్లు బిస్కెట్లు, కిట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వివన్ గోల్డెన్ కెసిజిఎఫ్ విజయ సంకల్ప గార్లపాటి సంతోష్ కుమార్ (ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్) అతిథిగా వివన్ సిల్వర్ కెసిజిఎఫ్ మిరియాల వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రీజియన్ చైర్మ న్ వివన్ సిల్వర్ కెసిజిఎఫ్ తాటిపల్లి రవీందర్, జోన్ చైర్మన్ వివన్ కెసిజిఎఫ్ 2 ఆకుల రమేష్, రిజర్వ్ పోలీస్ స్టేషన్కు 5 బెంచీలు, చెప్పులు కుట్టే వారికి ఒక గొడుగు భాగంగా, జై కిసాన్ రావుల సత్యనారాయణని, జై జవాన్ బర్ల అంజయ్యని ఘనంగా సన్మానం చేశారు. సాధన మానసిక వికలాంగుల అ నాధాశ్రమం గోశాల యందు రెండు గరుకు స్తంభాలు ఇవ్వడంతో పాటు గోవులకు మూడు బస్తాల దాన, కూరగాయలు పండ్లు గోసేవ చేశారు. వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, వాసవి క్లబ్ భువనగిరి మాజీ అధ్యక్షులు మంచాల రిషికేష, పసుపు నూరి మనోహర్, నూనె వెంకటేశ్వర్లు, మంచి కంటి రవికుమార్, చీకటిమల్ల రాములు, పాలకుర్తి వేణుమాధవ్ ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, చీకటి మల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పట్టణ కార్యదర్శులను సన్మానించిన మైనార్టీ నాయకులు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలో నూతనంగా పట్టణ సిపిఐ కార్యదర్శి ఎన్నికైన పల్లె మల్లారెడ్డిని, మాజీ సీపీఐ కార్యదర్శి చిలివేరు అంజయ్యను మైనార్టీ సంఘం నాయకులు ఎం.డి ఫయాజుద్దీన్, ఎంఏ సోహెల్ శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/వలిగొండ :** మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో ఉషోదయ లేజర్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 85 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చులకే అద్దాలు పంపిణీ చేస్తామని వారు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి రూ.25 వేల విలువ గల కంటి ఆపరేషన్లను రూ.10 వేలకే చేస్తామని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్, డాక్టర్ సికిందర్, వైద్య సిబ్బంది రోమన్, రాణి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అయోధ్యరెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రానికి చెందిన బండారి చంద్రమౌళి ఇటీవల మరణించాడు. కాగా మృతుని కుటుంబాన్ని రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి ఆదివారం పరామర్శించారు. వారి వెంట కోట సురేష్, కూరేళ్ల బాలకృష్ణ, బండారీ శ్రీను తదితరులు ఉన్నారు.



## విద్యుత్ షాక్‌కు గురై మేక మృతి



**ప్రజాపక్షం/బీబీనగర్:** మండలంలోని రాఘవపురం గ్రామంలో ఆదివారం విద్యుత్ షాక్ గురై మేక మృతి చెందిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన విరాల ప్రకారం మూర్తిగల మైసయ్యకు చెందిన మేక గ్రామ శివారులో మేత కోసం వెళ్లి విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు ఆయన తెలిపారు. గ్రామ శివారులో గల విద్యుత్ ట్రాన్స్‌ఫారం కంచ లేకపోవడం వల్ల విద్యుత్ ట్రాన్స్‌ఫారం కిందికి ఉండి మేక మేత వేసుకుంటూ వెళ్లి విద్యుత్ షాక్‌కు గురైనట్లు ఆయన తెలిపారు. మైసయ్య మేకల పెంపకం పైన ఆధారపడిన జీవిస్తుంటాడు. మైసయ్యను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

## క్రీడ పాఠశాలలో ప్రవేశాల ఎంపికకై పోటీలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ఎంపిక చేయడానికి క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం రాష్ట్ర ప్రభుత్వము ఈ నెల 16 నుంచి 19 వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తోందనీ పోచంపల్లి మండల ఎంఈఓ ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 17న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర యందు క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడానికి 1/9/2016 నుండి 31/8/2017 మధ్య జన్మించిన వారై ఉండాలనే నిబంధన ఉన్నట్లు మూడో తరగతి ఉత్తీర్ణలై ఉండాలన్నారు ఈనెల 17న ఉ 10 గం లకు ఈ క్రీడలను ప్రారంభించనున్నారు. బోనాఫైడ్ మూడు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకురావాలన్నారు. అనారోగ్యంగా ఉన్న వారు ఈ పోటీలో పాల్గొనకూడదు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్నింగ్, 6 స 10 మీటర్ షటిల్ రన్,వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ అండ్ మెడికల్ టెస్ట్ ఈ పరీక్షల్లో నెగ్గిన వారికి జిల్లా స్థాయిలో నిర్వహించు పోటీల్లో పాల్గొంటారనీ వెల్లడించారు.

## కాంగ్రెస్ జిల్లా మైనార్టీ నాయకుడిని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్




**ప్రజాపక్షం/వలిగొండ :** వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రవుఫ్‌ను ఆదివారం అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడిగె సుదర్శన్ గౌడ్ శాలువాతో సన్మానించారు. అనంతరం అబ్దుల్ రవుఫ్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా సమాజంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని జర్నలిస్టుల సేవలను కొనియాడారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి




**ప్రజాపక్షం/డిండి :** ప్రతి ఒక్కరు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. ఆదివారం డిండి మండలం ఖానాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి తన వంతుగా రమేష్‌నాయక్ ఆర్థిక సహకారాన్ని అందించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయంత్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి, పాషా, జైపాల్, శ్రీనివాస్‌రెడ్డి, దాసు, బాలాజీ, వెంకట్‌నారాయణ, సైదులు, శ్రీను, శేఖర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామశర్మ జీవితం స్ఫూర్తిదాయకం




**ప్రజాపక్షం/డిండి :** మాజీ ఎంఎల్‌ఏ స్వాతంత్ర్య సమరయోధుడు సిపిఐ పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ రామశర్మ 8వ వర్థంతి సందర్భంగా ఆదివారం సిపిఐ కార్యాలయం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, డిండి మండల సహాయ కార్యదర్శి బొల్లే శైలేలు రామశర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ నిర్మాణానికి, ప్రజలకు రామశర్మ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డిండి గ్రామశాఖ కార్యదర్శి దుబ్బ లక్ష్మా రెడ్డి, పార్టీ సభ్యులు సైదులు, గోవర్ధన్‌పాల్గొన్నారు.

## వికలాంగులకు, వృద్ధులకు ఉచిత ప్రయాణం



**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** పట్టణంలోని ఓ ఆటోలో వికలాంగులు, వృద్ధులు, భిక్షగాళ్లకు ఉచిత ప్రయాణం అని రాసి అక్షరాల అమలు చేస్తున్న విశాల హృదయం, సేవా దృక్పదం కలిగిన వ్యక్తి అందుగుల సైదులు. సైదులు మిర్యాలగూడలోని వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీలోని కొత్తూరుకు చెందిన వాడు. ఆయన గత రెండు సంత్సరాలుగా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. దివ్యాంగులు, వృద్ధులు, భిక్షగాళ్లు నడిచి వెళ్లే సమయంలో తన దారిలో ఉంటే వెంటనే వారిని ఆటోలో ఎక్కించుకోని వారి గమ్యానికి చేరుస్తుంటాడు. దీని వల్ల వచ్చే ఆదాయం తగ్గిపోతుందా అని ప్రశ్నిస్తే తన ఆటోలో రోజుకు ఐదారుగురు ఉచితంగా ప్రయాణించినా రూ.800 నుంచి రూ.1000 వరకు ఆదయాం వస్తుందని ఎలాంటి బాధ లేదని తృప్తిగా ఉందని సైదులు అంటున్నాడు. ఆయన చేస్తున్న సేవకు ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు.

## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మాజీ సీఎల్పీ జానారెడ్డి



**ప్రజాపక్షం/నిడమనూరు:** గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ సిఎల్పీ కుందూరు జానారెడ్డి అన్నారు, ఆదివారం మండల పరిధి ఊట్కూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేసేందుకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని గ్రామీణ విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మించేందుకు కృషి చేస్తుందని అందులో భాగంగానే ఊట్కూర్ గ్రామాల్లో స్థల పరిశీలన చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, వచ్చే తన పుట్టినరోజు సందర్భంగా శాలువాలు, దండల సంృతికి ఇకనుండి స్వస్తి పలకాలని భావిస్తున్నానని తన పుట్టినరోజు కోసం ఎవరు సమయాన్ని డబ్బును వృధా చేసుకోవద్దని ఆరోజు తాను కానీ తన ఫోన్ కానీ ఎవరికీ అందుబాటులో ఉండదని అందుకు కార్యకర్తలు అభిమానులు ఎవరు అన్యధా భావించవద్దు అని సూచించారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింగ్ కృష్ణయ్య గౌడ్,నర్సింగ్ విజయకుమార్ గౌడ్, టీపీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య, పోలే రవి, వింజమూరు ప్రభాకర్, నర్సింగ్ జానయ్య పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు

### డిహెచ్‌పిఎస్ జిల్లా ఇంచార్జి బొల్లూరి నర్సింహా డిమాండ్




**ప్రజాపక్షం/మునుగోడు :** ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిహెచ్‌పిఎస్ జిల్లా ఇంచార్జి బొల్లూరి నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్)మండల మహాసభ ను ఏర్పాటు చేశారు. ఈ మహాసభలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారలోకి వచ్చిన తరువాత దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. జిల్లా కన్వినర్ గోసుకోండ లింగయ్య మాట్లాడుతూ డిహెచ్‌పిఎస్ రెండవ రాష్ట్ర మహాసభలు జులై 7,8 తేదీల్లో పిఆర్‌ఆర్‌పిసి కన్వెన్షన్ హాల్,హంటర్ రోడ్ వరంగల్‌లో జరగనున్నాయి. ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 350 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, బోయపర్తి యాదయ్య, పందుల కుమార్, మేడి చంద్రయ్య, ఏర్పుల నగేష్, గోసుకోండ మారయ్య, గడ్డం నరేష్, మేడి ముత్తయ్య, బెల్లం శివయ్య, కెముత్తయ్య, దుబ్బ వెంకన్న, ఇరిగి జయమ్మ. తదితరులు పాల్గొన్నారు.

**మండల నూతన కమిటీ ఎన్నిక:** మండల గౌరవ అధ్యక్షులుగా దుబ్బ వెంకన్న, అధ్యక్షులుగా నందిపాటి అశోక్, ప్రధాన కార్యదర్శిగా బోయపర్తి యాదయ్య, ఉపాధ్యక్షులుగా పందుల కుమార్, మేడి చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఏర్పుల నగేష్, గోసుకోండ మారయ్య, ప్రచార కార్యదర్శిగా గడ్డం నరేష్ కోశాధికారిగా మేడి ముత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని నిరసన



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో గత బిఆర్ఎస్ పాలనలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడానికి అన్ని అనుమతులు మంజూరు చేసి నేపథ్యంలో తీరా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మల్లాపూర్ గ్రామంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కళాశాలను వేరే ప్రాంతానికి తరలించడం పట్ల ఆదివారం యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటయ్య నిరాహార దీక్ష ప్రారంభించగా పోలీసులు జోక్యం చేసుకొని నిరాహార దీక్షను భగ్నం చేసి వెంకటయ్యను పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఇందుకు నిరసనగా గుండాల మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ సినియర్ నాయకులు బాల్‌రెడ్డి మాట్లాడుతూ యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో మెడికల్ కళాశాల మంజూరుకు కావాల్సిన అన్ని అనుమతులు లభించిన తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెడికల్ కళాశాలను మండలంలో ఏర్పాటు చేయకుండా వేరే ప్రాంతానికి ఎలా తీసుకువెళ్తారని ఆయన కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. తక్షణమే మొదట ఎక్కడ అయితే మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలనుకున్నారో అక్కడే కళాశాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మహోదయ్, నాగరాజు, బిక్షం, లింగస్వామి, బాలకొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల కార్యదర్శిగా జుట్ట చిరంజీవి



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండల గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల కార్యదర్శిగా జుట్టు చిరంజీవిని ఆదివారం ఆ సంఘం అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకదారుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, సంఘానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తనకి ఈ అవకాశం ఇచ్చిన జిల్లా కార్యవర్గానికి మండల కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దపురం రాజు, మండల అధ్యక్షులు శ్రీశైలం, ఉపాధ్యక్షులు మోటి రమేష్, ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి

**ప్రజాపక్షం/నాంపల్లి:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టడంతోపాటు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీజన్ ప్రారంభ దశలోనే ఉన్నందున రెవిన్యూ, వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారుల పర్యవేక్షణలో నకిలీ వ్యాపారస్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో రైతు భరోసా పెండింగ్లో ఉన్నటువంటి వారికి 2025 రైతు భరోసా రైతు ఖాతాలోని జమ చేయాలని ఆయన అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతాంగానికి రుణమాఫీ చేసి తిరిగి పంట రుణాలు ఇవ్వాలని ఆయన అన్నారు.

## మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఆపరేషన్ కగార్ పేరుతో మోడీ ప్రభుత్వం గత 17 నెలల కాలం నుండి అత్యంత దుర్మార్గంగా మావోయిస్టుల, ఆదివాసీలపై యుద్ధం చేస్తూ బూటకపు ఎన్ కౌంటర్ల పేరుతో 541 మందికి పైగా హత్య చేసిందని తక్షణమే శాంతి చర్చలు జరపాలని,యుద్ధ ప్రక్రియను నిలిపివేయాలని పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈనెల 17న హైదరాబాదులో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ను జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్,విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కె.పర్వతాలు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్నికి, చట్టాలకు తిలోదకాలిస్తూ ఆదివాసులు, మావోయిస్టులపై హత్యాకాండను కొనసాగిస్తూ నరమేధాన్ని సృష్టిస్తుందని అన్నారు.విదేశీ, బహుళ జాతి, కార్పోరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్ప చెప్పుటకు కుట్ర పన్నుతూ ఆదివాసీలపై, మావోయిస్టులపై హింసకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంట్ జిల్లా కన్వీనర్ సిహెచ్ సుధాకర్ రెడ్డి, టీజేఏసీ జిల్లా నాయకులు తోట నరసింహ చారి, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి భిక్షం, రైతాంగ ప్రతిఘటన వేదిక కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి, బొంగరాల నరసింహ, చారి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్ గౌడ్ ,కర్నాటి యాదగిరి, చింతల విజయ్ కుమార్ గౌడ్, కొంపెల్లి రామన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2006–2007సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేసుకొని బోధించిన గురువులను, 18సంవత్సరాల నాటి తరగతి గదిలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు బోధించిన తీరును, వారితో ఉన్న అనుబంధాలను జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరినప్పుడే పాఠశాలకు, గురువులకు, తల్లి దండ్రులకు పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు ఏచూరి మురారి ఉపాధ్యాయులు వెంకన, రామ్మూర్తి,ఫర్విన్,మంజుల,షహనాజ్, దుర్గారాణి,కవిత,నాగయ్య, బీసీ హాస్టల్ వార్డెన్ చంద్రారెడ్డి,విద్యార్థినీ విద్యార్థులు కార్తీక్, శ్రీకాంత్, అశోక్, నంద (నాగరాజు) ,కీర్తి, భార్గవి, భవాని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల మమత హైస్కూల్ 1991–92 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన్ లో ఘనంగా జరిగింది. నాటి విద్యార్థులంతా నేడు ఒక చోట చేరి నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ పరస్పరం యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మమత హైస్కూల్ కరస్పాండెంట్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నిర్లక్ష్యానికి గురి కావడంతోనే అప్పట్లో తాము మమత హైస్కూల్‌ను ప్రారంభించామని తెలిపారు. అనుభవం లేనప్పటికీ పాఠశాలలను నడిపిస్తూ విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని, ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ ఇప్పటికీ పాఠశాలను నడిపిస్తున్నామని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ నాటి నుండి నేటి వరకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. పండగలు, సెలవు రోజులు అనే తేడా లేకుండా తరగతులు నిర్వహిస్తే కష్టమైనప్పటికీ విద్యార్థులు ఎంతో ఇష్టపడి చదివి నేడు ప్రయోజకులైై తమను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. తమకు అనుభవం లేనప్పటికీ పాఠశాల స్థాపిస్తే సహకరించిన అప్పటి విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 33 ఏళ్ల క్రితం చదువుకున్న తాము అనంతర కాలంలో ఒక్కొక్కరు ఒక్కోచోటికి వెళ్లిపోయారని, వారందరినీ ఒకచోటికి తీసుకురావడానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఎన్నో ప్రయత్నాల తర్వాత అందరిని ఒక చోటికి చేర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులుజర్నలిస్టు రెడ్డిపల్లి యాదగిరి,నామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీపతి యాదయ్య, మహమ్మద్ కవి, ఓర్సు వెంకటేశ్వర్లు, వరంగల్ కృష్ణ, సుభాష్ రెడ్డి, రబ్బాని, రాజేందర్ రెడ్డి, అంకాల సత్యనారాయణ, రజని, జ్యోతి, నిర్మల, కవిత, పెద్ది శ్రీనివాస్, మమత హైస్కూల్ ఉపాధ్యాయులు ఎండి సలీం, ప్రతాపరెడ్డి, వెంకటరామిరెడ్డి, దాడి చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యానాల రాధిక, దొడ్డి రామ్మూర్తి, దాడి సుధాకర్ రెడ్డి, ఊట్కూరు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కష్టపడ్డవారికే ప్రాధాన్యత



## త్వరలోనే కొండేటి శ్రమకి తగిన ఫలితం: కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి

## టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లయ్యకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/నందికొండ:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతిఒక్కరికీ తగిన ప్రాధాన్యంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సీఎల్పీ మాజీ నాయకుడు కుందూరు జానారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా కొండేటి మల్లయ్యను నియమించిన సందర్భంగా ఆయనను సాగర్‌లోని జానారెడ్డి నివాసంలో గజమాలతో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో మల్లయ్య మొదటి నుంచి కష్టపడ్డారని, ఆయన శ్రమకు తగిన ఫలితం త్వరలోనే లభిస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయనతో పాటు దళిత, విద్యార్థి, యూత్, కార్మిక సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని శాలువా పూలమాలలతో సన్మానించారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలంపల్లి జానయ్య, కాటేపల్లి వెంకన్న, మాదుగుల పల్లి ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ నకిరేకంటి సైదులు, కొంద భాస్కర్, కొండేటి శంకర్, తక్కెళ్లపల్లి సైదులు, బూడిద విజయ్, ఎడవెల్లి విజయ్, వెంకటయ్య, నగేశ్, గార్లపాటి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లికి సన్మానం

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి విశ్వకుమార్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఆదివారం తాటిపల్లి శివకుమార్‌ను ప్రముఖ నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా నర్సంపేట ప్రముఖ న్యాయస్థాన న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, పి ఎసిఎస్ చైర్మన్ మారం రాము, నెక్కొండ మాజీ స ర్పంచ్ ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు చల్ల చెన్నకేశవ రెడ్డి, సర్వాయి పాపన్న జిల్లా నాయకులు కారింగుల సురేష్, పిఎసిఎస్ నెక్కొండ మాజీ చైర్మన్ కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చల్ల నవీన్ రెడ్డి, రావుల భాస్కర్ రెడ్డిలో శివకుమార్ సన్మానించి తన కమ్యూనిటీ రంగంలో, రాజకీయ రంగంలో, వ్యాపారంగంలో, ఎంతో ఎత్తుకు ఎదగాలని, బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా ఆదుకొని చేయూతను అందించాలని వారు ఆకాంక్షించారు.

# ప్రశ్నించినప్పుడే అద్భుతాలు సృష్టించగలరు

## ఎన్ఆర్ఐ, సామాజికవేత్త చెరుపల్లి శ్రీనివాస్



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** విద్యార్థులు ఉపాధ్యాయులను ప్రశ్నించడం ద్వారా అద్భుతాలు సృష్టించడం సాధ్యమవుతుందని ఎన్ఆర్ఐ, సామాజికవేత్త చెరుపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ విద్యార్థులకు రూ.లక్ష విలువగల నోట్ పుస్తకాలు, పెన్నులతోపాటు పాఠశాలకు రెండు కంప్యూటర్లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలగా గుర్తింపు పొందిన సరస్వతి విద్యాలయాలు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల విద్యను అభ్యసించడం తప్పనిసరి అయినప్పటికీ దేశభక్తిని, ధర్మాన్ని, సంఘసేవను మరిచిపోవద్దన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాల సమితి ప్రధాన కార్యదర్శి యామిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గట్టుప్పల్ ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐ చెరుపల్లి శ్రీనివాస్ మిర్యాలగూడలోని సరస్వతి శిశుమందిర్‌కు చేయూతనందించడం అభినందనీయమన్నారు. దాతలు ఇచ్చిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని చక్కగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రావు, ప్రధానోపాధ్యాయులు చెన్నూరు రవికుమార్, గట్టుప్పల్ ప్రధానోపాధ్యాయుడు నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్



**ప్రజాపక్షం/నల్లగొండ (శాలిగౌరారం) :** కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ ఆదివారం తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. శాలిగౌరారం మండల వ్యాప్తంగా సుమారు 6506 మంది రైతులకు 54 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతు భరోసా, అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ వరకు ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు, ఆసిఫ్ నగర్ కాల్వ, మాధారం నుంచి ఇటుకులపాడు వల్లాల నుంచి జాలంవారి గూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామాలలోని సిసి రోడ్ల నిర్మాణం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే మందుల సామేలుపై కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. గతంలో ఏ సంక్షేమ పథకమైన బిఆర్ఎస్ వాళ్లకి వచ్చేదని నేడు పార్టీలకతీతంగా రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయన్నారు.

# శ్రమజీవుల సిరా చుక్క శ్రీశ్రీ

**ప్రజాపక్షం/నెక్కొం:** ప్రపంచంలో భారత దేశంలో శ్రమజీవులు ఎక్కువగా ఉన్నారని వారి శ్రమను దో పిడీ చేస్తున్న యాజమాన్యాలను తన కలం ద్వారా ప్రజలను చైతన్యపరిచి విప్లవాలను మేల్కొల్పిన మ హోన్నతమైన వ్యక్తి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ గా ప్రసిద్ధుడయ్యాడు. జూన్ 14 శ్రీ శ్రీ వర్ధంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మం డల కేంద్రంలో పలుమార్గాల ప్రజలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన కలం ద్వారా ప్రజలకు అందించిన మార్గదర్శాలను గుర్తు చేసుకున్నారు. పదండి పోదాం పదండి పోదాం ముం దుకు జగన్నాథర చక్రాలు అంటూ, సాహితీ ప్రస్థానంలో భీమా శిఖరంలా కవిత్వానికి రంగు రుచి వాసన చూపించిన మహనీయుడు నాయగారా జలపాతాల విన్యాసాలు అక్షర సోయగాలుల్లో చూ పించిన మహోన్నతమైన వ్యక్తి శ్రీ శ్రీ కలాన్ని కలపడం ఒక ఎత్తు భావాన్ని పంచడం మరో ఎత్తు అక్షరాన్ని అద్భుతంగా మలచడం భాషను భావా న్ని ఉర్రూతలూగించిన వ్యక్తి శ్రీశ్రీ అని పలు వర్గాల ప్రజలు ఆయనను కొనియాడారు.

# వికలాంగుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత మందకృష్ణదే



**ప్రజాపక్షం/ హాలియా:** వికలాంగులకు పెన్షన్ రావడానికి కృషిచేసిన మందకృష్ణ మాదిగ మూలంగానే వికలాంగుల ఆత్మగౌరవం పెరిగిందని విహెచ్ పీఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి అన్నారు. ఆదివారం హాలియాలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వికలాంగుల ఆధ్వర్యంలో ఆమెకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కనీస సహాయ సహకారాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వికలాంగులను చూసి చలించిన మందకృష్ణ మాదిగ వికలాంగుల ఆత్మ గౌరవాన్ని పెంచేందుకు ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. దీనిలో భాగంగానే వికలాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఉండేందుకు వారికి ప్రభుత్వం నుంచి నెల నెల పెన్షన్ వచ్చేలా ప్రభుత్వాలను ఒప్పించి వారికి ఇప్పించును గాక మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. ఆయన చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి సన్మానించిందని తెలిపారు. అందువలన ఈనెల 19న హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగను వికలాంగుల ఆధ్వర్యంలో సన్మానిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమానికి వికలాంగులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోవింద్ నరేష్, ఎం ఎస్ పి రాష్ట్ర సమన్వయకర్త గోదపర్తి జానకి రామయ్య చౌదరి, గాదె రమేష్, కొమిర స్వామి, ఇరిగి శ్రీశైలం, గార్లపాటి ప్రసాద్, ఏర్పుల వెంకటయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి పదకొండు సంవత్సరాలు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని రాజుపేట తండాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ11 సంవత్సరాల పరిపాలన విజయాలపై మండల గిరిజన మోర్చా ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం,బూత్ స్థాయి నుండి పార్టీనిచేయడానికి బలోపేతం చేయడానికి బిజెపి పార్టీ రచ్చబండ గిరిజన మోర్చా బీజేపీ మండల అధ్యక్షులు ఆంగోత్ భాస్కర్ నాయక్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు రావడం లేదు కానీ నరేంద్ర మోడీ యొక్క కేంద్ర ప్రభుత్వం వచ్చే పథకాలే ఈ యొక్క గ్రామాల్లో వస్తున్నాయి అన్నారు. ఉపాధ్యక్షులు కొర్ర భాస్కర్ నాయక్ గారు పాల్గొని మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశ దౌత్య సామర్థ్యం మరోసారి నిరూపితమైందన్నారు. ప్రధాని మోదీ గారి నాయకత్వం దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా పెంచిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు హామీల అన్నీ మోసం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్, నాయకులు. గ్యార గోపాల్, కటకం నరసింహ,రమావత్ చంద్రకళ,రమావత్ ప్రసాద్ పాల్గొన్నారు.

# కమీషన్ల కోసం... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన కెసిఆర్

**ప్రజాపక్షం/గజ్వేల్:** కమిషన్ల కక్కుర్తితో కెసిఆర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పరిస్థితి చక్కదిద్దుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం సాయంత్రం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కొడకండ్లలో డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజక వర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిద్దిపేట జిల్లాలో బలంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ ను దెబ్బకొట్టేందుకు పార్టీ శ్రేణులు సంఘటితంగా, ఐక్యతతో ముందుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కమిషన్లు వచ్చే పనులకు ప్రాధాన్యత ఇచ్చిన కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు వేల కోట్లు కూడబెట్టుకొని వందల ఎకరాల్లో ఫాంహౌజ్ లు కట్టుకున్నట్లు విమర్శించారు. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరంగా ఉండగా, కార్యకర్తల కష్టంతో తిరిగి అధికారం చేపట్టినట్లు గుర్తు చేశారు. ఆర్థికంగా బలంగా ఉన్న బిఆర్ఎస్‌ను ఎదుర్కోవడంపై దృష్టి పెట్టి గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక పనులపై విస్తృత ప్రచారం చేయాలని, తద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు. ముఖ్యంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలను చైతన్యం చేయాలని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉండగా, మరింత పటిష్టత కోసం పార్టీ శ్రేణులు ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండగా, 6 గ్యారంటీల అమలులో ముందున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రాజెక్టులు నిర్మాణం పేరుతో ముంపు బాధితులను కేసీఆర్ నిర్లక్ష్యం చేయగా, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కెసిఆర్ కు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ గౌరవాన్ని పెంచేందుకు కష్టపడే కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత ఇనుమడింప, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే వీలుంటుందని వివరిం చారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి అధ్యక్షత వహించగా, రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, ఆయా నియోజకవర్గాల ఇన్ చార్జిలు , వైస్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరికి ఇండ్లు

## మాజీ జెడ్పిటిసి గుమ్మడి సమ్మయ్య



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని ప్రజలు ఎవరు అధైర్య పడద్దని మాజీ జెడ్పిటిసి సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా మండలంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇందిరమ్మ ఇండ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదల గుర్తించి సర్వే నిర్వహించారని ఆ సర్వేలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వ పాలసీలో భాగంగా నియోజకవర్గానికి సంవత్సరానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ములుగు నియోజకవర్గానికి దాదాపుగా 5000 ఇండ్లను విడుదల చేసినట్టు తెలిపారు. అయితే మొదటి విడతగా ఆయా గ్రామాల్లోని పూర్తిగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి మట్టి ఇండ్లను గుర్తించి మొదటి విడతలో వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరి కొన్ని ఇండ్లను రెండో విడత ఆ తర్వాత మూడో విడతలలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడుదల వచ్చిన ఇండ్లను చూసి కొంతమంది లబ్ధిదారులు ఆందోళన చెంది ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణ చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని అందుకు కట్టుబడి ఉన్నట్టు తెలిపారు మొదటి విడత అనంతరం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రెండో విడత ఇందిరా మహిళలను మంజూరు చేయనున్నట్టు ఆయన వివరించారు. మొదటి విడతలో వచ్చిన ఇండ్లను చూసి టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని గత పది ఏళ్ల కాలంలో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తామని మభ్యపెట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక నిరుపేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లేనిపోని మాటలు చెప్పి ప్రజలు ఆందోళనకు గురయ్యేలా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తమ తప్పుడు ప్రచారాలను మానుకోవాలని నిరుపేదలైన ప్రతి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇండ్లను ఇచ్చి తీరుతామని ప్రజల వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టిఆర్ఎస్ నాయకులు మాటలు అస్సలే నమ్మవద్దని ఆయన కోరారు.

# రాజకీయ కక్షతోనే కెటిఆర్‌కు నోటీసులు

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని ప్రభుత్వం ఫార్ములాఈ రేస్ కేసులో రాజకీయ కక్షతోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిందని పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని ఫార్ములాఈ రేస్ కేసులో ప్రభుత్వం రాజకీయ కక్షతోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిందని విమర్శించారు. పాలన చేతగాని రేవంత్‌రెడ్డిని ప్రజా క్షేత్రంలోకి వెళ్తే ఎక్కడికక్కడ నిలదీస్తుండడంతో ప్రజల దృష్టిని మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపిందని మండిపడ్డారు. దమ్ముంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో లై డిటెక్టర్ టెస్టుకు రావాలని కేటీఆర్ తాజాగా సవాల్ విసిరిన విషయాన్ని గుర్తు చేశారు. రేవంత్ ఇప్పటికైనా కేటీఆర్ సవాల్‌ను స్వీకరించి లై డిటెక్టర్ పరీక్షకు హాజరై తన పవిత్రతను చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఫార్ములాకార రేస్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. రాజకీయంగా కేటీఆర్‌ను ఎదుర్కొనలేని ప్రభుత్వం ఏసీబీ నోటీసుల పేరుతో ఇబ్బందులు పెట్టాలని చూస్తుందన్నారు. రైతులు, ప్రజలు, విద్యార్థులందరి నుంచి వస్తున్న వ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకు ఏసీబీ నోటీసుల పేరుతో కొత్త డ్రామాకు తెరలేపడని ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/కొండపాక:**కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు.కొండపాకలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.11 సంవత్సరాల మోడీ పాలనలో పేదలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు.అందులో గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ఉచిత రేషన్, రైతుల సంక్షేమ కోసం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు 6000 వార్షిక సహాయం 3.7 లక్షల కోట్ల పంపిణీ, సఫల్ బీమా యోజన ద్వారా 1.75 లక్షల కోట్లపైగా బీమా క్లైమ్‌ల పరిష్కారం, మధ్యతరగతి జీవన సులభతరం కోసం 12.75లక్షల వరకు ఆదాయంపై సున్నా ఆదాయ పన్ను ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 ఏళ్లకు పై బడిన సీనియర్ సిటిజన్‌తో సహా 55కోట్ల పైగా ప్రజలకు వార్షికంగా ఐదు లక్షలు ఉచిత వైద్యం అందజేయడం జరుగుతుందన్నారు.2014లో 10వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 2025లో నాలుగవ అతిపెద్ద అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం పొందిందన్నారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు నీల సత్యం, మండల సీనియర్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మించిన సెల్ టవర్‌ను తొలగించాలి

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

**ప్రజాపక్షం/నిజాంపేట్ :**దళితుల భూమిలో అక్రమంగా నిర్మించిన సెల్ టవర్ ను తొలగించాలని,భూ కబ్జాకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేయసలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారంనాడు చేగుంట మండలం పొలం పల్లిలో దళితుల భూముల అక్రమణల పై నిజనిర్ధారణ బృందం పర్యటించి నది.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ, పొలం పల్లి లొని సర్వే నెంబర్ 218 లో దళితుడైన కొండి సత్యనారాయణ అర ఎకరం భూమి ని దళితేతరుడైన గరికే సత్యనారాయణ నుండి కొనుగోలు చేశాడన్నారు. భూమి అమ్మిన వారు దళితుల భూమిలో సెల్ టవర్ యాజమాన్యంతో అక్రమంగా ఒప్పందం చేసుకొని భూ అక్రమణకు పాల్పడుతూ అక్రమంగా ఆదాయాన్ని పొందుతున్నాడన్నారు. సెల్ టవర్ నిర్మాణ దశ నుండి దళిత కుటుంబం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న అక్రమంగా టవర్ నిర్మించారన్నారు. దళితుల ఫిర్యాదు మేరకు పోలీసు లు నమోదు చెసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో భూవకబ్జాదారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూ అక్రమణ పై జాతీయ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ లకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జాతీయ మాల మహనాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామాల అశోక్, దళిత నేత కొండి స్వామి, భూ బాధితురాలు కొండి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఈనెల 10వ తేదీన సిద్దిపేట హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని గబ్బెట గ్రామానికి చెందిన కొడిశాల కుమారస్వామి మృతిచెందడం జరిగింది. అతని మరణవార్త తెలుసుకున్న జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకున్న అతని చిన్ననాటి స్నేహితులు అంతా కలిసి ఆదివారం గ్రామానికి చేరుకుని మృతిచెందిన స్నేహితుని కుటుంబానికి రూ.90వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు గద్దల కిషోర్, కంతి రాజయ్య, కలకోట ఏకాంతం, దామెర పరమేశ్వర్, రంజిత్, కిషన్‌రావు, ప్రేమ్, విజయ్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ రాజేందర్‌ను సన్మానించిన యాదవ సంఘం సభ్యులు



**ప్రజాపక్షం/రాయపర్తి:** ఇటీవల మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్‌ను ఆదివారం శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కుంట హనుమంతు, ఉపాధ్యక్షులు కసరమైన శ్రీను, ప్రధాన కార్యదర్శి చందు, సతీష్, రాజాలు, ధర్మయ్య కుమార్, మాజీ అధ్యక్షులు లింగయ్య, సాయిలు, వెంకటేశం, మల్లయ్య, ఉప్పలయ్య, ప్రభాకర్, రాజు, యాదగిరి, వెంకన్న, సాంబరాజు, వెంకన్న, సుధాకర్, యాకయ్య, రాజేష్, శేఖర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నేతన్న పొదుపు పథకం పునఃప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ చేనేత అభయ హస్త పథకంలో భాగంగా తెలంగాణ నేతన్న పొదుపు పథకమును పవర్ లూమ్ కార్మికులకు 2 సంవత్సరాల కాల వ్యవధికి పునఃప్రారంభించబడిందని జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు పి చౌడేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. మర మగ్గ వృత్తిలో ఉన్న కార్మికులకు పొదుపు, సాంఘిక భద్రత కల్పించడం పథకం యొక్క ఉద్దేశ్యమన్నారు. అర్హత కలిగిన మర మగ్గ కార్మికుల కళాకారులు, అనుబంధ కార్మికులు దరఖాస్తులను ఈనెల 19లోగా చేనేత జౌళి శాఖసహాయ సంచాలకుల కార్యాలయంలో సమర్పించాలన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని దుబ్బతండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టి నాయకులు, మాజీ సర్పంచ్ దేదావత్ కమల, గ్రామ పార్టి అధ్యక్షులు దేదావత్ జగన్, శాంతమ్మ, శివరామపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, రాజు, శ్రవణ్‌లు ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్‌లో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బాధిత కుటుంబాలను ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమి రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్‌గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మధు, నాయకులు సురేందర్ రాథోడ్, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.